జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శనివారం 9-8-2025 పేజీలు : 11

పెద్దపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకవచ్చిన రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం తిరిగి రెన్యువల్ చేయడం, కొత్త రైతులకు అవకాశం కల్పించే విషయమై ఇప్పటి వరకు ఊసెత్తక పోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకాన్ని కొనసాగిస్తారా, లేదా అనే అనుమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని తీసుక వచ్చింది.

పట్టాలు కలిగిన రైతులందరికీ ఎకరానికి 4 వేల చొప్పున, ఆ తర్వాత 5 వేల రూపాయల చొప్పున ఇచ్చింది. అదే సమయంలో రైతుల కోసం రైతు బీమా పథకాన్ని తీసుక వచ్చింది. రైతులు ప్రమాదవశాత్తు మృతి చెందినా, అనారోగ్య కారణాల వల్ల గానీ, ఇతరత్రా కారణాల వల్ల బలవన్మరణాలకు పాల్పడినా రైతుల కుటుంబాలు బజారున పడకుండా ఉండేందుకు రైతు బీమా పథకాన్ని తీసుక వచ్చింది. రైతులు మరణిస్తే 5 లక్షల రూపాయలు ఇచ్చే విధంగా పథకాన్ని రూపొందించారు. భారతీయ బీమా సంస్థ (ఎల్ఐసీ)తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ పథకం కింద ప్రభుత్వమే నేరుగా వందకు వందశాతం ప్రీమియం డబ్బులను ఎల్ఐసీ సంస్థకు నేరుగా చెల్లిస్తున్నది. ప్రతి ఏటా ఆగస్టు 15వ తేదీ నుంచి ఆ తర్వాత ఏడాది ఆగస్టు 14వ తేదీ వరకు అమల్లో ఉంటున్నది. ధరణి పోర్టల్ ఆధారంగా బీమా పథకాన్ని రైతుల పేరిట రెన్యూవల్ చేశారు. ఆ మధ్య కాలంలో కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తూ వస్తున్నది. అలాగే రైతుబంధుకు బదులు రైతు భరోసా పథకాన్ని తీసుక వచ్చి ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున పట్టాదారులకు పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నారు.




# రైతు బీమా కొనసాగేనా..

ఈ నెల 14వ తేదీతో ముగియనున్న గడువు

## ప్రజాస్వామ్యంలో అత్యున్నత స్థానం భారత రాష్ట్రపతి

మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



8 లో..

## భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారానికి కృషి
- రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

మిగతా 7లో...



## మడిపల్లి లో పోలీసుల కార్డెన్ సర్చ్

- మడిపల్లి ని చుట్టుముట్టిన పోలీసులు
- 60 బైకులు, ఒక ఇసుక ట్రాక్టర్ సీజ్

మిగతా 7లో...



# పాత పగనే ప్రాణం తీసింది

**నాచుపల్లి హత్యకేసులో నిందితుడి అరెస్ట్**
**ఒక్క రోజులోనే కేసును ఛేదించిన పోలీసులు**
**వివరాలు వెల్లడించిన డీఎస్పీ రఘుచందర్**

కొడిమ్యాల,ఆగస్ట్ 08,(ప్రజాజ్యోతి):



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో మేనేని ప్రేమలత అనే వృద్ధురాలి హత్య కేసును 24 గంటల్లోనే పోలీసులు ఛేదించారు.నిందితుడు అదే గ్రామానికి చెందిన రఘునందన్ రావు అనే వ్యక్తి మర్డర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన నిందితుడు రఘునందన్ రావు పాత కక్షల నేపథ్యంలోనే హత్య చేసినట్లు తెలిపారు.మృతురాలు ప్రేమలత నిందితుడు కనిపించిన ప్రతిసారి బూతులు తిట్టేదని ఈ విషయంలో దాదాపు సంవత్సరం క్రితం పెద్దమనుషుల సమక్షంలో గ్రామంలో పంచాయతీ ఏర్పాటు చేసి నిందితుడినే తప్పుగా తీర్మానించి మృతురాలికే క్షమాపణలు చెప్పించారు.అయినప్పటికి కూడా మృతురాలు మారకుండా నిందితుని ఎక్కడ కనపడిన బూతు మాటలు తిట్టేదని,మృతురాలు ప్రేమలతపై కక్ష పెంచుకుని ఆమెని హతమారిస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని భావించి మృతురాలు గురువారం రాత్రి ఇంటికి వెళుతుండగా కట్టెతో కొట్టి బండలతో మోది మృతి చెందిందని నిర్ధారించుకున్న అనంతరం సిమెంట్ రోడ్డుపై లాక్కెళ్లి ఉపయోగంలో లేని నీటి సంపులో మృతదేహాన్ని పడేసినట్లు డీఎస్పీ రఘుచందర్ వెల్లడించారు.శుక్రవారం నిందితుడిని దొంగలమర్రి సమీపంలో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ నీలం రవి,ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

## పరామర్శ

కొడిమ్యాల,ఆగస్ట్ 08,(ప్రజాజ్యోతి): మండలం నాచుపల్లి గ్రామంలో గురువారం జరిగిన కాంగ్రెస్ నాయకుడు ఫ్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగ రావు తల్లి హత్య సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే కాగా శు



క్రవారం బాధిత కుటుంబాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,నాయకులు కొత్త జైపాల్ రెడ్డి లు పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం హత్య జరిగిన తీరుపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండ రవీందర్ రెడ్డి,నారాయణ గౌడ్,కమలాకర్‌రెడ్డి,గాజుల‌శంకర్,అజయ్,గోల్కొండరాజు,చింటు,జలెంద ర్ తదితరులు పాల్గొన్నారు.

## సుజాయిత్ అలీని సత్కరించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల ఆగస్ట్ 08 ప్రజాజ్యోతి ప్రతినిధి:కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షుడుగా ఇటీవల ఎన్నికైన ప్రజాజ్యోతి రిపోర్టర్



ఎండీ.సుజాయిత్ అలీని కోరుట్ల పట్టణానికి చెందిన పలువురు యువజన నాయకులు శుక్రవారం శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ స్నేహశీలి, అందరివాడు సుజాయిత్ అలీ ముున్ముందు మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అర్షత్, నవీద్, రిజ్వాన్, సమీర్, వాజిద్, ఆబిద్, ఇమ్రాన్, జుబైర్ పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్ ను పరామర్శించిన సీనియర్ పాత్రికేయులు రమణ

కోరుట్ల ఆగస్ట్ 08 ప్రజాజ్యోతి ప్రతినిధి:



తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు టైగర్ అలీ నవాబ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి, కోరుట్ల సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ కెరటం దినపత్రిక జిల్లా ప్రతినిధి మిట్టపెల్లి రమణ శుక్రవారం ఆయనను పరామర్శించి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోని, సకాలంలో మందులు వాడాలని సూచించారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు మిట్టపెల్లి రమణ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్నో అవమానాలకు ఎదురొడ్డి కర్తవ్యం నెరవేరుస్తూ, జీతం లేని ఉద్యోగిగా సమాజ సేవకు అంకితమవుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వం చేయూతనివ్వాలని కోరారు. సాటి జర్నలిస్టులు ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ ముందుకు సాగాలని, సమాజంలో జర్నలిస్టుల సంఘటిత శక్తిని చాటాలని పిలుపునిచ్చారు. అర్హులైన నిరుపేద జర్నలిస్టులను గుర్తించి వారికి ప్రభుత్వం తరపున ఇండ్లు మంజూరు అయ్యే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు కృషి చేయాలని కోరారు. తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు టైగర్ అలీ నవాబ్ ను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## అధికారులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన కేరళ స్కూల్ విద్యార్థులు

కోరుట్ల ఆగస్ట్ 08 ప్రజాజ్యోతి ప్రతినిధి:



కోరుట్ల పట్టణంలోని కేరళ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులు పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పని చేస్తున్న అధికారులకు రాఖీలు కట్టి ముందస్తు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహశీల్దార్ క్రిష్ణ చైతన్య, కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి, మున్సిపల్ కమీషనర్ రవీందర్ లను కలిసి రాఖీలు కట్టి, రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ బారీ, చైర్మన్ ఎంఏ హాదీ, ప్రిన్సిపాల్ శ్రీమతి సెలెన్ బారీ పాల్గొన్నారు.

## జంధ్యాల పౌర్ణమి వేదబలం, ధర్మబలం కలిగిన పవిత్ర సంప్రదాయం!

**- ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్-అధ్యక్షులు -అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా-ట్రెజరర్ - ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఐపిజిఏ ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత**

జగిత్యాల, ఆగస్ట్ 08, ప్రజాజ్యోతి:



బాల్యం నుంచే మనకు "జంధ్యం కట్టడం", "వెదురుపూలు పెట్టడం", "గాయత్రి మంత్రం జపించడం" వంటి హిందూ సంప్రదాయాలు కాస్త ఆచారాల్లా కనిపించినా, వాటి వెనక ఉన్న ఔత్సాహికమైన వేదార్థం, సంస్కారిక జీవన విధానం గురించి తెలియడం అనివార్యం. ఈ క్రమంలో హిందూధర్మంలో అత్యంతవిశిష్టతనుసంతరించుకున్న ఒక పవిత్రమైన పౌర్ణమినాడు జంధ్యాల పౌర్ణమి.ఇది ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి నాడు జరుపుకుంటారు. ఇదే రోజు "రాఖీ పౌర్ణమి", "ఉపకర్మ" కూడా జరుగుతాయి. అయితే, జంధ్యాల పౌర్ణమి అనేది ద్విజులు, అంటే బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు ఇలా మూడువరణాలవారుతమ పునర్విద్యారంభానికి,వేదాధ్యయనానికి కొత్త ఆధ్యాత్మిక ఆరంభంగా భావించే రోజు శ్రావణ పౌర్ణమి రోజు వారికి గురు నందనుడుగా పరిగణించబడే బ్రహ్మచారి, తన విద్యా గురువుని ప్రార్థిస్తూ, పాత జంధ్యాన్ని విడిచి, కొత్త యజ్ఞోపవీతాన్ని (జంధ్యం) ధరిస్తాడు. ఇది వ్యక్తికి వేదబోధన, వేదాధ్యయనానికిఆహ్వానంచేఒకసంస్కారరీతిగాపరిగణించబడుతుంది.జంధ్యం అంటే యజ్ఞోపవీతం. ఇది మూడు వాగ్దేవతల ప్రతీక. ఇదే గాయత్రీ, సావిత్రి, సరస్వతి. ఈ త్రివేణి సరస్వతీ నదుల తరహాలో, జంధ్యాన్ని మూడు దారాలుగా చేయడమే ఈ త్రిశక్తుల ప్రతీక. దీనిని ఎడమ భుజంపై వేసుకుని కుడి మోచేతికి క్రిందన ధరించడం వేదాధికారాన్ని తెలిపే గుర్తుగా ఉంటుంది. జంధ్యాన్ని ధరించకుండా గాయత్రీ మంత్రం జపించడం ధర్మవిరుద్ధమని కొన్ని వేదప్రామాణిక పాఠాలు పేర్కొంటున్నాయి.ఉపాకర్మ అంటే ఉపఅంతకర్మ, అంటే పునః ప్రారంభించు అనే అర్థం. అంటే పాత జ్ఞానాన్ని మరిచి, మళ్లీ వేదాధ్యయనాన్ని మొదలు పెట్టే రోజే ఇది. ఉపనయనం సంస్కారాన్ని ఎదుర్కొన్నవారు ప్రతి సంవత్సరం ఈ రోజు తమలోని బోధనానుభూతిని నూతనంగా మొదలు పెడతారు.ఇది విద్యకు గౌరవం, గురువుకు నమనం, జీవన విధానానికి ఆత్మీయతను తెలిపే పర్వదినం. జంధ్యాన్ని కొత్తగా ధరించడం కేవలం రక్షణ సాధనంగా కాక, సత్యం, ధర్మం, సమర్పణ భావనలకు సంకేతంగా నిలుస్తుంది.జంధ్యాల పౌర్ణమి రోజున వేదపారాయణం, గాయత్రీ జపం, హోమాలు నిర్వహించడం వేద సంస్కృతికి మనం చెల్లించాల్సిన ఋణానికి రి పేమెంట్ లాంటిది. పితృ ఋణం, ఋషి ఋణం, దేవ ఋణం వంటి త్రివిధ ఋణాలను గుర్తు చేసే ఈ పర్వదినం, మన హృదయాన్ని పవిత్రం చేస్తుంది.ఈరోజు సమస్త కుటుంబ సభ్యులు, ముఖ్యంగా బాలురు మరియు యువత, జంధ్యాల పౌర్ణమి రోజు యొక్క మూల ఉద్దేశ్యాన్ని గ్రహించి, ఈ పండుగను శాస్త్రోక్తంగా పాటించాలి. దీనివల్ల జీవితంలో ఆధ్యాత్మికత, బాధ్యత, గురుపూజ, ధర్మనిరతత వంటి విలువలు అభివృద్ధి చెందుతాయి.ఇలాంటఆచారాలుపునాదులైనమనసంస్కృతికఆధారాలు.వాటినిపాటించడంవలనమనవేదికసంస్కృతిశాశ్వతమవుతుంది.పాశ్చాత్య ధోరణులకు లోనై, ఇవేంటని నిస్సంకోచంగా విస్మరించకూడదు. ప్రతీ సంస్కారానికి వేదప్రామాణికత ఉంది. మన బతుకులో ఉన్న ఆత్మగౌరవానికి మూలం.జంధ్యాల పౌర్ణమినాడు మనం భౌతిక విలాసాలను కాదు, ఆధ్యాత్మిక శ్రమను, గురుభక్తిని, వేదపఠనాన్ని ఆచరిస్తేనే నిజమైన ఉపాకర్మ ఫలితం సిద్ధిస్తుంది. మానవ జన్మకు ఒక విశిష్టమైన ఉద్దేశ్యం ఉంది. ఆ ఉద్దేశాన్ని గ్రహించి, మన సంస్కృతిని మన హృదయంలో పరిపాలింపజేయడం ద్వారానే మనం భవిష్యత్ తరాలకు ధర్మాన్ని అందించగలము.జంధ్యాల పౌర్ణమి ఒక రోజు కాదు, ఒక జీవనతత్వం.

# సనాతన విలువల ప్రతిబింబంగా రాఖీ పౌర్ణమి ధర్మబంధానికి జ్ఞాపకదినం

## నేడు రాఖీ పౌర్ణమి

**జగిత్యాల, ఆగస్ట్ 08, ప్రజాజ్యోతి:** భారతీయ సనాతన సంస్కృతిలో ప్రతి పర్వదినానికీ ఆధ్యాత్మికత, ధర్మం, మానవీయత అనే మూడు మూల మూలస్తంభాలు ఉండేవే. అదే తత్వానికి ప్రతిబింబంగా నిలిచే పర్వదినం రాఖీ పౌర్ణమి లేదా రక్షాబంధన్. ఇది కేవలం ఒక చెల్లెలు అన్నకి రాఖీ కట్టి, బహుమతులు తీసుకునే పర్వదినంగా కాక, శాశ్వతంగా నిలిచే ఓ మానవతా బంధానికి, ధర్మబద్ధ జీవితానికి ప్రతీకగా నిలుస్తుంది. సనాతన ధర్మం అనేది శాశ్వతమైన జీవిత తత్త్వం. అందులో ప్రతి సంబరానికి ఒక పరమార్థతత్త్వం ఉంటుంది. ఈ రాఖీ పౌర్ణమి అనేది %-% భౌతిక బంధానికి కాదు, ఆధ్యాత్మిక బంధానికి ఆధారంగా నిలిచే సనాతన సంస్కృతి గర్వించదగిన పర్వదినం.సనాతన తత్వం ప్రకారం, మనుషుల మధ్య బంధాలన్నీ దైవికంగా భావించాలి. బంధం అంటే భద్రత, రక్షణ, బాధ్యత, ప్రేమ, పరస్పర గౌరవం. ఇవన్నీ కలిసిన చోటే ధర్మబద్ధ బంధం ఉంటుంది. ఈ భావనకు ఒక రూపకారంగా రాఖీ పౌర్ణమి వృద్ధి చెందింది. మన పురాణాలలో, ఇతిహాసాలలో, వేదాలలో %-% రక్షణ అనే అంశాన్ని విశేషంగా ప్రస్తావించారు. ఒకరిని మరొకరు రక్షించుకోవడమే ధర్మమని భావించిన భారతీయ తత్త్వశాస్త్రం ఈ పర్వదినానికి స్ఫూర్తి. ఈరోజు అన్న-చెల్లెలు మధ్య భద్రతా సంకల్పం మాత్రమే కాదు, సమాజానికీ ఒక సమిష్టి సంకేతంగా మారుతుంది.వేద పరంపరలో రక్షాబంధనం %-% ఆధ్యాత్మిక నేపథ్యంరాఖీ పౌర్ణమిని సమర్థించే వేద మంత్రం %-%"యేన బద్ధో బలి రాజా దానవేంద్రో మహాబలఃతేన త్వాం అభిబధ్నామి రక్షే మాచల మాచల?"ఈ మంత్రం రాఖీ కట్టే సమయంలో పఠించబడుతుంది. దీని భావం:"బలి చక్రవర్తిని అనుగ్రహించిన పవిత్ర తంతువుతోనే నేను నిన్ను కట్టుతున్నాను. ఈ రక్షణ శాశ్వతంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను."ఇది ఒక ఆధ్యాత్మిక రక్షణకు సంకేతం. ఇది వేదాధారితమైన ధర్మబద్ధతకు చిహ్నం. ఈ తంతువును కట్టడం ద్వారా ఒక వ్యక్తి మరొకరి శ్రేయస్సు కోసం బాధ్యత తీసుకుంటాడు. ఇది నిస్వార్థ ప్రేమ, పరస్పర నమ్మకం, అనురాగం వంటి సనాతన విలువల ప్రకటన. పురాణాల ఆధారంగా రాఖీకి గల విశిష్ట గాథలుఇంద్ర-శచిదేవి గాథ: భవిష్య పురాణంలో వచ్చిన కథ ప్రకారం, అసురులతో యుద్ధంలో ఇంద్రుడు క్షీణించుతుంటే, ఇంద్రాణి శచిదేవి విశ్వమంత్రంతో అభిమంత్రితమైన రక్షా తంతువును ఇంద్రునికి కట్టి అతని విజయాన్ని కోరుతుంది. ఆ తంతువు అతనికి శక్తిని, ధైర్యాన్ని అందించింది.శ్రీకృష్ణ-ద్రౌపది గాథ: మహాభారతంలోని అత్యంత శక్తివంతమైన ఘట్టాలలో ఇది. శిశుపాలవధ సందర్భంగా శ్రీకృష్ణుడికి చేతికి గాయం అవుతుంది. ద్రౌపది తన చీర నుండి తంతు తెంచి అతని చేతికి కట్టింది. అది రాఖీ రూపంలో మారింది. అనంతరం చీర హరణ సమయంలో శ్రీకృష్ణుడు ఆమెను రక్షించినది %-% ఆ రాఖీ బంధానికి సమర్పణగా.యమధర్మరాజు %-% యమునా గాథ: యమునా, తన అన్న అయిన యముడికి రాఖీ కట్టి, అతని ప్రేమను పొందుతుంది. యముడు ఆమెకు చిరంజీవిగా జీవించేందుకు వరం ఇచ్చాడు. ఈ గాథ రాఖీకి జ్ఞానబద్ధమైన, భౌతిక మరణాన్ని అధిగమించే బంధంగా వివరించగలదు.బలి చక్రవర్తి %-% లక్ష్మీ దేవి గాథ: వామనావతారం సమయంలో భగవంతుని వర్గిల్లే పని కోసం లక్ష్మీ దేవి బలి చక్రవర్తికి రాఖీ కట్టి అతని మనసును గెలుచుకుంది. ధర్మం పాటించేందుకు అవసరమైన మార్గాన్ని




ఇలా రాఖీ తంతువుతోనే సాఫీ చేసింది.రాఖీకి సంబంధించి సనాతన ధర్మ పరిరక్షణ విధానాలుదేవతల రక్షణ తంతువు: దేవాలయాలలో శ్రావణ పౌర్ణమినాడు మంత్రోచ్చారణలతో కూడిన రక్షా తంతువు దేవతల విగ్రహాలకు కట్టడం జరుగుతుంది. ఇది విశ్వదైవత ధర్మాన్ని నిలబెట్టే సంకేతం. గురుశిష్య పరంపరలో రక్షాబంధనం: ఉపనయన కార్యక్రమంలో బ్రాహ్మణులు యజ్ఞోపవీతాన్ని మార్చే కార్యక్రమాన్ని ఉపాకర్మగా పాటిస్తారు. దీనిలో రక్షా బంధనాన్ని గురువు తన శిష్యునికి అనుగ్రహంగా కడతారు. ఇది జీవన విద్యా పరిరక్షణకు సంకేతం. వృక్షాలకు రాఖీ కట్టడం: 'వృక్షో రక్షతి రక్షితః' అనే సూత్రంతో మన పంచభూత దేవతలను రక్షించాలనే సందేశంతో కొందరు వృక్షాలకు రాఖీ కడతారు. ఇది సనాతన ధర్మంలో ప్రకృతి పరిరక్షణ ధర్మానికి బలమిచ్చే విధానం.పశువులకు రాఖీ: ఆవులకు, ఇతర గోమాతలకు రాఖీ కట్టి, వాటిని కుటుంబ సభ్యుల్లా భావించడం భారతీయ గోవుల పరిరక్షణ ధర్మానికి జీవపూరక సాక్ష్యం. ధర్మబంధాన్ని విస్తరించుకునే దిశగా రాఖీ సందేశంసనాతన ధర్మం "వసుధైక కుటుంబకం" అనే తత్వాన్ని మానవాళికి ప్రసాదించింది. అందులో భాగంగా రాఖీ పౌర్ణమి మనం భద్రత, గౌరవం, ప్రేమ, సమానత్వం అనే విలువలను సమాజంలో అన్ని వైపులా విస్తరించాలి. ఒక యువకుడు తన చెల్లెలు కోసం చేసే సంకల్పం, దేశానికి ఒక సమర్థ యువతగా మారడానికి మార్గం కావాలి. ఆమెపై బాధ్యతను భరించడమే కాదు %-% ఆమె స్వతంత్రత, విద్య, భవిష్యత్తును గౌరవించేలా ప్రవర్తించాలి. అదే సనాతన ధర్మాన్ని అన్వయించడమైంది. **నేటి కాలంలో రాఖీ పౌర్ణమిని%-% మహిళల భద్రతా శక్తిగా,%-% బాలికల విద్యాధికారానికి చిహ్నంగా, %-% కుటుంబ సంఘటనకు మూలంగా,%-% వాతావరణ పరిరక్షణకు గుర్తుగా,%-% దేశ భద్రత కోసం సైనికుల పట్ల కృతజ్ఞత సూచకంగా**విభిన్న కోణాల్లో విశదీకరించవచ్చు. ఉపసంహారంరాఖీ పౌర్ణమి అనేది కేవలం భౌతిక బంధానికి గుర్తుగా కాక, సనాతన ధర్మంలో ఉన్న పరస్పర గౌరవం, బాధ్యత, నమ్మకం, ప్రేమ అనే మహనీయ విలువలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ పర్వదినాన్ని మనం మానవతాదృక్పథంతో,సంస్కారబద్ధమైన జీవిత తత్త్వంతో ఆచరించాలి. చెల్లెలు అన్నను కేవలం బహుమతుల కోసమే కాక, తన ప్రాణ రక్షకుడిగా, భద్రతా దాతగా గౌరవించాలి. అన్న తన చెల్లెలిని కేవలం బాధ్యతగా కాక, తన జీవన ధర్మంగా భావించాలి. అదే సనాతన ధర్మానికి నిజమైన సమర్పణ.రాఖీ తంతువు అంటే ఒక చిన్న నూలు కాదు %-% అది ధర్మానికి, నిబద్ధతకి, ఆధ్యాత్మిక బంధానికి మూలరేఖ.

# వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు

**కోరుట్ల ఆగస్ట్ 08 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల మండలం సంగెమ్, ఏకిన్పూర్, గ్రామాల మధ్యలోవాగు పై గత ప్రభుత్వం వంతెన నిర్మాణం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి నాసిరకం నిర్మాణానికి పూనుకుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు. గతంలో అసంపూర్తి నిర్మాణం చేయడం సమీపంలోనే అశాస్త్రీయంగా చెక్ డ్యాములు నిర్మించడం వల్ల నిర్మాణం పూర్తికాకముందే పిల్లర్ కృంగిపోయిందని ఇకముందు ఇలాంటి



వి జరగకుండా చూడాలని జువ్వడి కృష్ణారావు అన్నారు ఇలాంటి అవకతవకలు జరగకుండా ఉండాలని రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి కోసం కోటిన్నర రూపాయలు మంజూరు చేసిందని జువ్వడి కృష్ణారావు అన్నారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కాకుండా నిజాయితీగా పని చేయాలని అధికారులను కోరారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

**జగిత్యాల టౌన్, ఆగస్ట్ 08,** ప్రజాజ్యోతి:జగిత్యాల పట్టణములోని చింత కుంట చెరువు దగ్గర కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం తేదీ: 2025 ఆగస్ట్ 08, శ్రావణ మాసం, శుక్ల పక్షం, మూడవ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పర్వ దినం పురస్కరించుకొని ఆలయంలో 60 మంది మాతలచే అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, మరొక్క మాతను ఎంపిక చేసిన వారి కి చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు ఈ శ్రావణ మాసంలో వచ్చె ఐదు శుక్రవారలు, ప్రతి శుక్రవారం ఒక చీర బహుకరించడం జరుగుతుంది. డ్రా లో గెలుపొందిన వారికి చీరలనువడ్లగట్ల గోపి - స్వాతి దంపతులు అందచేశారు ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోద్నాల శ్రీనివాస్,భారతల రాజాసాగర్,అర్చకులు,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, గీత, సంధ్య, సుజాత, రాణి, పుష్ప లత, లక్ష్మి, కృష్ణ వేణి, వసంత తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ బాధిత మహిళకు ఆర్థిక సహాయం


## మానవత్వం చాటిన సీనియర్ జర్నలిస్టులు మతీన్,ముబీన్



**కోరుట్ల ఆగస్ట్ 08 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణంలోని రహీంపుర బాబ్రీ చౌక్ ప్రాంతానికి చెందిన ఓ నిరుపేద మహిళ క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఇద్దరు సీనియర్ జర్నలిస్టులు ఆమె వైద్య ఖర్చులకు అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటారు. రహీంపురా బాబ్రీ చౌక్ కు చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ అబ్దుల్ మతీన్, మహమ్మద్ అబ్దుల్ ముబీన్, సమద్ కిరాణం యజమాని అబ్దుల్ హమీద్ లు కలిసి రూ.15,000/- ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తం ఆమె కుటుంబ సభ్యుడైన మహమ్మద్ బషీర్‌కు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మానవత్వం చాటుకున్న మహమ్మద్ అబ్దుల్ మతీన్, మహమ్మద్ అబ్దుల్ ముబీన్, అబ్దుల్ హమీద్ లను రహీంపుర ప్రాంతవాసులు, పలువురు పట్టణ ప్రజలు అభినందించారు.

# గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్ ను సత్కరించిన జర్నలిస్ట్ మిత్రులు

**కోరుట్ల ఆగస్ట్ 08 ప్రజాజ్యోతి ప్రతినిధి:**జగిత్యాల జిల్లా కోరుట్ల గణేశ నవదుర్గ మండలి నూతన అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు కటుకం గణేష్ ను శుక్రవారం కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత దేవాలయంలో జర్నలిస్ట్ మిత్రులుఘనంగా సన్మానించారు.




అనంతరం వారు మాట్లాడుతూ కటుకం గణేష్ ముందుందు మరెన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మిట్టపెల్లి రమణ (తెలంగాణ కెరటం), నంద్యాదపు శ్రీనివాస్ (ఉదయం), సైదు గంగాధర్ (పల్లె వాణి) తదితరులు పాల్గొన్నారు.

## వర లక్ష్మీ వ్రతం లో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల టౌన్,ఆగస్టు 8, (ప్రజాజ్యోతి):జగిత్యాల పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం రోజు అమ్మవారికి ఒడు బియ్యం సమర్పించి మహిళలతో కలిసి వర లక్ష్మీ వ్రతం లో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ప్రజలందరికీ వర లక్ష్మి దేవి ఆశీస్సులతో అష్టైశ్వర్యాలు,సిరి సంపదలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ప్రజలందరికీ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు తెలియజేశారు.



## అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



జగిత్యాల,ఆగస్టు 8, (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జగిత్యాల పట్టణ పురపాలక సంఘం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి ఎస్ లత.సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలు.అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.పట్టణంలో నూతనంగా మంజురైన రోడ్ల విషయంలో త్వరిత గతిన పనుల పూర్తి కి కృషి చేయాలి.పట్టణ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని,తడి పొడి చెత్త సేకరణ పై మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు .రెవెన్యూ,శానిటరీ విభాగం చిత్త శుద్ధి తో పనిచేయాలి.నూతన నిర్మాణాల విషయం లో లేవుట్,చట్ట బద్ద అనుమతి తోనే నిర్మాణాలు చేపట్టాలని,వార్డు అధికారి నిరంతర పర్యవేక్షణ ఉండాలని,సమస్య ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి అన్నారు.బీట్ బజార్ లో 4 కోట్ల 50 లక్షలతో నిర్మించిన వేజ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభోత్సవం,పెండింగ్ పనుల పూర్తి కి చొరవ తీసుకోవాలని,అతి త్వరలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.పట్టణంలో జరుగుతున్న,వాయిదా పడిన పనుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలి.అవసరమైతే ఉన్నత అధికారుల అనుమతి తీసుకొని వార్డులో ఇతర ప్రదేశాలలో మార్పు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, డిఈ ఆనంద్, మెప్మ ఏవో శ్రీనివాస్ ఏఈ లు శరన్ అనిల్ రెవెన్యూ ఇంజనీర్ అధికారులు,శానిటరీ విభాగం టౌన్ ప్లానింగ్ అధికారులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో విష్ణు సహస్రనామ పారాయణం

జగిత్యాల టౌన్,ఆగస్టు 8, (ప్రజాజ్యోతి):జగిత్యాల పట్టణంలోని శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజు మూడవ శుక్రవారం అమ్మవారలకు తామర పుష్పాలతో అలంకరణ చేశారు. సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, భజనలు, మహా హారతి అనంతరం మాతల చే సామూహిక కుంకుమ పూజలు ఘనంగా జరిపించారు.ఈ కుంకుమ పూజలో పాల్గొన్న డ్రా లో గెలిచిన భక్తులకు ఇద్దరికీ అమ్మవారి పట్టు చీరలు బహూకరించారు. శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతం కావడం వల్ల మాతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం భక్తులు మాతలు తదితరులు పాల్గొన్నారు.



## బాషెట్టి హరీష్ ను సన్మానించిన మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం

మెట్ పల్లి ప్రతినిధి, ఆగస్టు 8, ప్రజా జ్యోతి : జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే ( ఐజేయు) జగిత్యాల జిల్లా ఎన్నికల్లో కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనసందర్భంగా మెట్ పల్లి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో బాసెట్టిహరీష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు మాట్లాడుతూ వైశ్య సంఘ సభ్యుడు జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపినారు. అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిలా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి అధికారుల దృష్టికి తీసుకుపోయి ప్రజలకు



న్యాయం జరిగేలా చూడాలి అని అన్నారు, బాశెట్టి హరీష్ ముందు ముందు కూడా ఇంకా మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎల్మీ రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ వాసవి దేవాలయ అధ్యక్షుడు చాద సురేష్ వాసవి గార్డెన్ అధ్యక్షుడు,కోట కిరణ్ కుమార్, పిప్పరి చక్రధర్, పొంపట్టిఅమర్నాథ్, జొన్న శ్రీనివాస్, ఎలగందుల సంతోష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధిత మహిళకు మానవత్వం చాటిన సీనియర్ జర్నలిస్టులు

మెట్ పల్లి ప్రతినిధి, ఆగస్టు 8, ప్రజా జ్యోతి : రహీంపుర బాబ్రీ చౌక్ ప్రాంతానికి చెందిన ఓ నిరుపేద మహిళ క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. వైద్య ఖర్చులకు అండగా నిలుస్తూ, మానవత్వాన్ని చాటిన సీనియర్ జర్నలిస్టులు. మహిళకు ఆర్థిక సహాయంగా రహీంపురా బాబ్రీ చౌక్ కు చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ అబ్దుల్ మతీన్, మహమ్మద్ అబ్దుల్ ముబీన్, సమద్ కిరాణం యజమాని అబ్దుల్ హమీద్ కలిసి రూ. 15,000/- ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకి అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పట్టణ ప్రజలు ప్రాంత వాసులు అభినందించారు. సమాజంలో ఇలాంటి ఆదర్శాలు ఎంతో మందికి స్ఫూర్తినిస్తాయని.ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముజాహిద్, అహ్మద్ అబ్దుల్ హఫీజ్, అఫ్సర్, మహమ్మద్ హసీబ్, మొహమ్మద్ ఖిజార్ మున్నియాత్, మహమ్మద్ మజ్, మహమ్మద్ జునేద్, ఖురేషి పాషా తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 01 న హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద మహాధర్నా

### - పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

### - కాంట్రీ బ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

జగిత్యాల అర్బన్, ఆగస్ట్ 08, ప్రజాజ్యోతిః కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పెన్షన్ విద్రోహదినం అయినా సెప్టెంబర్ ఒకటో తేదీన పిఆర్టియు టీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్దమహాధర్నానిర్వహించబోతున్నట్లు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు గురువారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అగ్గిమల్లగెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు న్యాలకొండ సునీత పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 ,58 లను అనుసరించి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సునీత సేవలను కొనియాడారు అనంతరం సునీత ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజన్న ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ లక్ష్మణ్ సంతోష్ సత్యనారాయణ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ, జగిత్యాల 15 అడుగుల రాఖీతో రక్షాబంధన్ వేడుకల్లో మెరిసిన విద్యార్థులు

జగిత్యాల అర్బన్,ఆగస్టు 8, (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ %-% ఐఐటి అకాడమీ లో రక్షాబంధన్ పండుగను శుక్రవారం పాఠశాల ఆవరణలో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన 15 అడుగుల పొడవైన భారీ రాఖీ నిలిచింది. విద్యార్థులు కలిసి రంగురంగుల కాగితాలు, అలంకరణ వస్తువులు ఉపయోగించి ఈ రాఖీని సృజనాత్మకంగా రూపొందించారు. విద్యార్థినులు తమ సహ విద్యార్థుల చేతికి రాఖీలు కట్టి,



మిఠాయిలు పంచి అన్నా%-%చెల్లెళ్ల బంధాన్ని పటిష్టం చేసుకున్నారు. ఉపాధ్యాయులు రక్షాబంధన్ యొక్క ప్రాముఖ్యతను వివరించి, పరస్పర గౌరవం, ప్రేమ, రక్షణ విలువలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన ఎస్కేఎన్ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

**జగిత్యాల టౌన్,ఆగస్టు 8, (ప్రజాజ్యోతి):** జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి రాఖీలు కట్టి ముందస్తు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు.ఎస్కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో అభివృద్ధి పనులకు,వాకింగ్ ట్రాక్ కోసం నిధులు మంజూరు కు కృషి చేసిన ఎమ్మెల్యేకి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు తోట మల్లికార్జున్, కుసరి అనిల్,కూతురు రాజేష్,మాజీ సర్పంచ్ రౌతు గంగాధర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా సురేష్,ప్రధాన కార్యదర్శి శ్రీధర్, బైరమ్ హరి కిరణ్,ఎర్ర



నర్సయ్య, బిట్ల నరసయ్య,ఏనుగుల రాజు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంప్రదాయాలను ప్రజా చైతన్యం కోసం వినియోగించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అంగన్వాడి టీచర్లకు ప్రత్యేక పోషణ రాఖీలు పంపిణీ**

**15 వేల గృహాలకు అంగన్వాడీ టీచర్లు వెళ్లి పోషణ బంధం ప్రచారం చేయాలి**

**పోషణ బంధం కార్యక్రమం ద్వారా పోషకాహారం ప్రాముఖ్యత పై అవగాహన కల్పన**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) , ఆగస్టు-08:** రాఖీ పండుగ వంటి స్థానిక సంప్రదాయాలను ప్రజా చైతన్యం కోసం వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష కు సంక్షేమ శాఖ లోనే అంగన్వాడీ టీచర్లు మహిళా సిబ్బంది రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం పంచినప్పటికీ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు అది సరిగ్గా స్వీకరించక పోవడానికి పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత పై ప్రజలలో అవగాహన లోపం ప్రధాన కారణంగా గమనించామని అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు ప్రచార కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, ప్రజలు ప్రభుత్వ పథకాలను స్వీకరించడం లో నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారని, బలహీనంగా ఉన్న పిల్లలు సాధారణ స్థితికి చేరుకోవడానికి అంగన్వాడీల ద్వారా 'బాలామృతం', 'బాలామృతం ప్లస్' వంటి పోషకాహార పొట్లాలను తల్లిదండ్రులకు అందజేసినా, వాటిని పిల్లలకు సరిగ్గా ఇవ్వడం లేదని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.ఈ సమస్యను అధిగమించేందుకు పోషణ బంధం'పేరిట రాఖీ పండగ సందర్భంగా ప్రత్యేక 'పోషణ రాఖీలు' తయారు చేయించి, వాటిని జిల్లాలోని అన్ని అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేశామని , ప్రతి అంగన్వాడీ టీచర్ తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల ఇళ్లకు స్వయంగా



వెళ్లి, ఆ ఇంటిలోని పురుషులకు రాఖీ కట్టి, పోషకాహారం యొక్క అవసరాన్ని వివరిస్తారని అన్నారు .అంగన్వాడీలలో అందించే పూర్వ ప్రాథమిక విద్య, ఒకపూట పూర్తి భోజనం, 'బేటి బచావో, బేటి పడావో' పథకం కింద బాలికల విద్య, సంక్షేమం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారని, వారి పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీకి పంపాలని కోరతారని, జిల్లాలో దాదాపు 15000 గృహాలకు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు వెళ్ళి చైతన్యం కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు.పోషణ బంధం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని , జిల్లా సంక్షేమ అధికారి , సిడిపిఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ వరలక్ష్మి శుక్రవారం సందర్భంలో మహిళలచే కుంకుమ పూజలు



**జగిత్యాలటౌన్, ఆగస్ట్08,ప్రజాజ్యోతిః** జగిత్యాల పట్టంములో శ్రావణమాస శ్రావణ వరలక్ష్మి శుక్రవారం 2025 ఆగస్టు 08 సందర్భంగా ఆర్యవైశ్య సంఘము జగిత్యాల వారి ఆధ్వర్యంలో వాసవి కన్యాక పరమేశ్వరి ఆలయంలో ఆలయ అర్చకులు భాస్కర శర్మ వారి ఆధ్వర్యంలో ఉదయం 10 గం లకు మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైశ్య సంఘ మహిళ సభ్యులు కుంకుమ పూజలో పాలుగోన్నారు ఈ కుంకుమ పూజలో పాల్గొన్న మహిళ సోదరీమణులందరికీ కుంకుమ పూజ కావలిసిన సామగ్రిని ఆలయ తరుపున అందచేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు అమ్మవారి ప్రసాదం గా శృంగేరి శారదాంబ దేవి కుంకుమ ప్రసాదంతో పాటు కుంకుమ భరణి ఇచ్చారు ఈ కుంకుమ పూజ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భక్తులు తదితరులు పాల్గొన్నారు



## సిరిసేడు లో చర్చ్ మైకు ధ్వసం చేసిన దుండగులు



**ఇల్లందకుంట,ఆగస్టు08 ( ప్రజాజ్యోతి ) :**ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు చర్చ్ లో క్రైస్తవులు ఏర్పాటుచేసిన సమయాన్ని తెలిపే అలారం మైకుని గుర్తు తెలియని దుండగులు గురువారం రాత్రి ధ్వంసం చేసినట్లు చర్చ్ సభ్యులు రేనుకుంట్ల కుమార్ తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ ప్రజల సౌకర్యం కోసం ఎప్పటికప్పుడు సమయాన్ని ప్రజలకు తెలిసేలా ప్రతి గంటకు ఒక్కసారి సమయాన్ని తెలిపే గడియారం అలారాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. కొంతమంది దీన్ని జీర్ణించుకోలేని వారు చర్చి పైన ఏర్పాటు చేసిన మైక్ ని గురువారం రాత్రి ఇటుక ముక్కల తో, రాయిలతో కొట్టి అలారం పనిచేయకుండా మైకు ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీస్ అధికారులు దర్యాప్తు చేసి నష్టం చేకూర్చిన దుండగులను పట్టుకొని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## దండ్ల శ్రీనివాస్ పై కాంగ్రెస్ నాయకుల దాడి సంఘటనపై ఎస్పీనీ కలిసిన

# మాజీ మంత్రి కొప్పుల

**నిందుతులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**జగిత్యాల,ఆగస్టు 8,(ప్రజాజ్యోతి):** గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన దండ్ల శ్రీనివాస్ పై మంత్రి అనుచరుల దాడి సంఘటనపై శుక్రవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ ని కలిసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు ఎస్పీని కలిసి దాడి సంఘటనపై తక్షణమే విచారణ జరిపించాలని, దాడి వెనుక ఉన్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పూర్తిగా అరాచక పాలన నడుస్తోందన్నారు.ఈ సంఘటన వెనుక ఉన్న నిందితులకు ఇదివరకే నేరచరిత్ర ఉందని, వీరిని ఓ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపాడుతున్నారని బాదిత కుటుంబ సభ్యులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి వివరించారు.ఈ సంఘటన ఎస్పీ మాట్లాడుతూ నిందుతులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టామని, నిందితులు పరారీలో ఉన్నారని, వారిని ట్రేస్ చేసి పెట్టుకుంటామని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి తెలిపారు.ఈ సంఘటన బాధితుడిని శ్రీనివాస్ భార్య మాట్లాడుతూ దాడికి యత్నించిన వారితో ప్రాణహాణి ఉందని ఎస్పీ తో వాపోయింది.అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ కంపెనీలో చికిత్స పొందుతున్న శ్రీనివాస్ ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మాజీ జెడ్పీటీసీ, పార్టీ అధ్యక్షుడు గొస్కుల జలెంధర్, మాజీ వైస్ ఎంపిపి ఆవుల సత్యం, పిఎసిఎస్ చైర్మన్ వెంకట మాధవ రావు, మాజీ సర్పంచ్ రవింధర్, మాజీ ఉప సర్పంచ్ మారం శేఖర్, అశోక్ రావు, మండల యూత్ అధ్యక్షులు చెవుల రవింధర్, బాలబత్తుల కిషన్, బిఆర్ ఎస్వీ మండల అధ్యక్షులు ఆవారి చందు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11 అక్రమ ఇసుక డంప్ సీజ్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా**

**పాముల పేట, మేడిపల్లి ఇసుక రీచ్ మూసివేత**

**అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు**

**అక్రమ ఇసుక రవాణా పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) , ఆగస్టు-08:జిల్లాలో 11 అక్రమంగా ఇసుక డంప్ లను సీజ్ చేసి మూసివేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం ప్రాంతంలో 5 ఇసుక డంప్ లు, మంథని ప్రాంతంలో 3 ఇసుక డంప్ లు, శ్రీరాం పూర్, రామగిరి, ధర్మారం మండలాల్లో ఒక్కో అక్రమ ఇసుక డంప్ మొత్తం 11 అక్రమ ఇసుక డంప్ లను గుర్తించి సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై సంబంధిత సెక్షన్లతో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పాముల పేట మేడిపల్లి ఇసుక రీచ్ లను శాశ్వతంగా మూసి వేస్తున్నామని అన్నారు. జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకుంటామని, ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని కలెక్టర్ అక్రమార్కులను ఆ ప్రకటనలో హెచ్చరించారు.

## రాబోయే 10వ తరగతి పరీక్షల్లో గురుకుల విద్యాలయాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి రోజు గురుకులాల్లో స్టడీ అవర్స్ నిర్వహించాలి**

**పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**గురుకులాల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-08:-రాబోయే 10వ తరగతి పరీక్షల్లో గురుకుల విద్యాలయాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురుకులాల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదివే 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఆ దిశగా అవసరమైన కార్యాచరణను ఇప్పటినుంచి అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు గురుకులంలో స్టడీ అవర్స్ నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి బాగా చదువుకునేలా చూడాలని అన్నారు. జిల్లాలో వర్షాలు ఉధృతంగా కురుస్తున్న నేపథ్యంలో గురుకులాల వద్ద అప్రమత్తంగా ఉండాలని, పిల్లల ఆరోగ్య అంశంలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వవద్దని అన్నారు. పిల్లలకు చల్లబడిన ఆహారం అందించడానికి వీలు లేదని, రెగ్యులర్ గా తాజా ఆహారం వేడి వేడిగా అందించాలని అన్నారు. పిల్లల భోజనంలో ఉపయోగించే కూరగాయలు, ఇతర వంట సామాగ్రి నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో అందుతున్న త్రాగునీరు నాణ్యతను చెక్ చేయాలని అన్నారు. గురుకులం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.గురుకులాల్లోకి దోమలు రాకుండా పూర్తిస్థాయిలో మెష్ ఏర్పాటు చేయాలని అన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో అవసరమైన మరమ్మత్తు పనుల ప్రతిపాదనలు అందిస్తే ప్రాధాన్యత ప్రకారం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

**ప్రత్యేక పూజలకు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు**



జమ్మికుంట, ఆగస్టు08( ప్రజాజ్యోతి ): హుజురాబాద్ పట్టణంలోని కేసీ క్యాంపులో గల వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, సుదర్శన నారసింహ ఉత్సవ మూర్తి ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాగా నూతన ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులునిఖిలాచార్యులు ,నందకిశోరా చార్యులు,శ్రీహర్షచార్యులు, సుదర్శనా చార్యులు, రామాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విగ్రహాలను గూడూరు ప్రభాకర్ రెడ్డి సుమావాణి, ఊరడి సుధాకర్ రెడ్డి-సుగుణ, పీవీ నరేష్, సారయ్య- సుజాత, చందా నగేష్-జ్యోతి, రాజు, సురేందర్, గణపతిరెడ్డి బహూకరించారు. కాగా శుక్రవారం ఆలయంలో ప్రాయశ్చిత్త హోమం, మహా పూర్ణాహుతి, ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాల తో పాటు, నేత్రోన్మలనం, కుంభప్రోక్షణ, ద్రిష్టి కుంభ, శాంతి కళ్యాణం, ఋత్విక్ గరణం, మహాదాశీర్వచనం, తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మోహన్ రెడ్డి దంపతులతో పాటు, ఉపాసి సురేందర్ దంపతులు తోపాటు భక్తులు పాల్గొన్నారు.

# క్రిటికల్ కేర్ భవనం త్వరలో ప్రారంభించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**సీజనల్ వ్యాధుల నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**నగరంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత ప్రాధాన్యత కల్పించాలి**

**రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 08: గోదావరిఖని జనరల్ ఆసుపత్రి లో క్రిటికల్ కేర్ భవనం నిర్మాణం పెండింగ్ పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. రామగుండం ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, తబిత ఆశ్రమం, రామగుండం మున్సిపల్ కార్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఎన్.సి.డి సర్వే పకడ్బందీగా నిర్వహించి బీపీ మధుమేహం ఉన్న వారికి అవసరమైన మందుల కిట్ అందించి మందులు వాడేలా రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు.ఏ.ఎన్.ఎమ్, ఆశా కార్యకర్తల పనితీరు ప్రతివారం సమీక్షించాలని అన్నారు. పి.హెచ్.సి, అర్బన్ హెల్త్ సెంటర్ లలో ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవలు, ప్రసవాలు పెంచాలని అన్నారు. జనరల్ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి క్రిటికల్ కేర్ భవనం నిర్మాణ పనులు పూర్తి చేసి క్రిటికల్ కేర్ భవనం త్వరలో ప్రారంభించాలని అన్నారు. ఆసుపత్రిలో సమస్యల పట్ల కమిటి ఏర్పాటు చేసి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి వర్షాకాలంలో అధికంగా జరిగే అవకాశం ఉన్నందున తబితం ఆశ్రమంలో ఉన్న పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆశ్రమంలో ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. నగర కార్పొరేషన్ లో పారిశుధ్య నిర్వహణ పట్ల కలెక్టర్ అధికారులతో చర్చించి వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, సిజనల్ వ్యాధుల వ్యాప్తి జరగకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వంటివి వేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రాజు, వైద్య అధికారులు డాక్టర్ అతుల్య, డాక్టర్ శ్రీధర్, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నవ్య బాలికల జూనియర్ కళాశాల లో ముందస్తు రక్షా బంధన్ వేడుకలు



జగిత్యాల,ఆగస్టు 8, (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని స్థానిక నవ్య బాలికల జూనియర్ కళాశాలలో ముందస్తు రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విశ్వహిందు పరిషత్ వారి ఆధ్వర్యంలో విద్యార్థినులకు రాఖీ పండుగ విశిష్టతను తెలిపి సెకండ్ ఇయర్ విద్యార్థినులు ఫస్ట్ ఇయర్ విద్యార్థినులు ఒకరికొకరు రాఖీ లు కట్టుకొని ఆప్యాయంగా వేడుకలు జరుపుకొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ శ్రీపాద నరేష్ ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్, అధ్యాపకులు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు శేఖర్,రాజేష్, సాయిచంద్,శివ , విద్యార్థినులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారానికి కృషి**

**రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు-08:-** భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో సింగరేణి , ఎన్టిపిసి, జాతీయ రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనుల పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం వెరిఫికేషన్ చేసి పెట్టుకోవాలని, హై కోర్టు నుంచి అనుమతి రాగానే సదరు దరఖాస్తుల పరిష్కరించాలని అన్నారు. ఆగస్టు



15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో డిస్పోజ్ చేయాలని, ఇక నుంచి జిల్లాలో రెవెన్యూ సిబ్బంది సెలవు రోజుల్లో కూడా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన కారణం ఉండాలని, సదరు వివరాలు దరఖాస్తు దారుడికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భూముల్లో అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తులలో పేదలు, ప్రభుత్వ మార్గదర్శక ప్రకారం అర్హుల జాబితాను సిద్ధం చేసుకోవాలని, భవిష్యత్తులో అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టా జారీ చేసే అంశం ప్రభుత్వం ఆలోచిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మడిపల్లి లో పోలీసుల కార్డెన్ సర్చ్

**-మడిపల్లి ని చుట్టుముట్టిన పోలీసులు-60 బైకులు, ఒక ఇసుక ట్రాక్టర్ సీజ్**



**జమ్మికుంట ఆగస్టు 08 ( ప్రజాజ్యోతి ) :** జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో మడిపల్లిలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంట్లో విస్తృత తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, ఒక ట్రాక్టర్ సీజ్ చేశారు. పోలీసుల రాకతో మడిపల్లి గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. శుక్రవారం తెల్లవారుజామున మడిపల్లి గ్రామంలో ఎన్నడూ లేని విధంగా పోలీసులు ఊరిని చుట్టుముట్టడంతో గ్రామ ప్రజలకు ఏమి జరుగుతుందోనని తెలియక భయాందోళనకు గురయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి వెంకటరమణ,ఏసీపీ మాధవి మాట్లాడుతూ... మడిపల్లి గ్రామంలో అనుమానిత ప్రదేశాలను పరిశీలించమని అన్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వారు గ్రామస్తులకు సూచించారు. మత్తు పదార్థాల వల్ల జీవితాలను నాశనం చేసుకోవద్దని వాటిని ఎక్కడ ఎవరు నమ్మినట్లు తెలిసిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మత్తు పదార్థాలు అమ్మిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అద్దెకు ఇల్లు ఇవ్వబోయే వారు ముందుగా వ్యక్తుల గుర్తింపు పత్రాలు పరిశీలించాలన్నారు. గంజాయి మత్తు పదార్థాలు సైబర్ క్రైమ్ పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. నేటి యువత గంజాయి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ అరికట్టేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను డిసిపి వెంకటరమణ ఏసీపీ మాధవి సిఐ రామకృష్ణ గౌడ్ ప్రజా ప్రతినిధులు నాయకులు పోలీసు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అసాంఘిక కార్యకలాపాలను అంకట్టేందుకే కార్డెన్ సర్చ్, ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసినట్లు వారు తెలిపారు. అనంతరం వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ ఏసీపీ మాధవి జమ్మికుంట సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ, హుజురాబాద్ సిఐ కరుణాకర్, కరీంనగర్ సిఐ లు పుల్లయ్య, శ్రీనివాస్, జమ్మికుంట ఎస్సై సతీష్, హుజురాబాద్ ఎస్సై యూనస్ అహ్మద్ అలీ, శంకరపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, సైదాపూర్ ఎస్సై సిహెచ్ తిరుపతి 89 మంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..




## అగ్నిపథ్, ఎన్.ఎస్.సి.జి.డి పరీక్షల్లో పాసైన జిల్లా అభ్యర్థులకు ఉచిత గ్రౌండ్ శిక్షణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు-08:** అగ్నిపథ్, ఎన్.ఎస్.సి.జి.డి పరీక్షల్లో పాసైన జిల్లా అభ్యర్థులకు ఉచిత గ్రౌండ్ శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అగ్నిపథ్ , ఎస్ ఎస్ సి జి డి ఎగ్జామ్ పాస్ అయిన అభ్యర్థులకు ఆగస్టు 10 నుండి ఉచిత గ్రౌండ్ శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉచిత భోజనం ,వసతి సౌకర్యాలు కల్పిస్తామని, 45 రోజులపాటు శిక్షణ ఉంటుందని అన్నారు. అగ్నిపథ్ అభ్యర్థులకు 1600 మీటర్ల పరుగు పందానికి, ఎస్ ఎస్ సి జిడి అభ్యర్థులకు 5 కిలోమీటర్ల పరుగు పందానికి సంబంధించిన శిక్షణ ఉంటుందని, ఈ శిక్షణ తీసుకున్న అభ్యర్థులు ఆర్మీ ఎస్ ఎస్ సి జి డి ఫిజికల్ టెస్ట్ లో పాసై మిలిటరీ పారామిలిటరీ ఫోర్సెస్ లోకి వెళ్లాలనేది లక్ష్యమని , ఈ శిక్షణ జిల్లాకు చెందిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9949725997, 8333044460 నెంబర్ లో నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు.

**అదనపు కలెక్టర్ డి.వేణు**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఆగస్టు -08 :** జిల్లాలో నిర్వహించు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. స్వాతంత్ర వేడుకల డయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ %c%బీ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. వేడుకల వద్ద ఏ.ఎన్.ఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా ఆగస్టు 11 సాయంత్రం నాటికి అందజేయాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందీగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి సి పి. కరుణాకర్, ఏ సి పి.జి. కృష్ణ , పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరలక్ష్మీ వ్రతం శుభప్రదం

**కొనరావుపేట: ఆగస్టు.8(ప్రజా జ్యోతి):** వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయాల్లో మహిళలు ఘనంగా పూజలు నిర్వహించారు మండలంలోని మలకపేట గ్రామంలోని కోదండ రామస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు అలాగే సుద్దాల చెన్నకేశ్వర స్వామి ఆలయంలో మహిళలు శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతోఎల్లప్పుడూఉండాలని వేడుకున్నారు.





## నేడే రాఖీ పౌర్ణమి

### ఎసోదరి సోదరుల ప్రేమకు ప్రతీక



**జగిత్యాల, ఆగస్ట్ 08, ప్రజాజ్యోతిః**
రక్షా బంధన్, రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను దేశంలోని కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్లమధ్యనప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ. రాఖీలో ఉండే ఒక దారంతో చేసిన దానిని కట్టడం ఈ పండుగ విశేషం రాఖీ అనగా రక్షణ ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలనికోరుకుంటూఅన్నయ్యకు తమ్ముళ్లకు కట్టేదే ఈ రాఖీ. ఆలాగే ఈ శ్రావణ పౌర్ణమిరోజునజంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు. ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త య్ఙ్ఞపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు చెప్పుకుంటూ వెళ్లితే రక్షా బంధన్ అనేది సోదరీమణుల మరియు సోదర గౌరవం మరియు ప్రేమ యొక్క భారతీయ వేడుక . ‘రక్ష’ అంటే రక్షణ మరియు ‘బంధన్’, కట్టడానికి. ఒక సోదరి తన సోదరుడి మణికట్టుకు ఎరుపు మరియు బంగారు రాఖీ (ప్రేమ యొక్క పవిత్ర దారం) చుట్టి, అతని శ్రేయస్సు కోసం ప్రార్థన చేస్తుంది, ఆమె అతని నుదిటిపై ఎర్రటి పొడితో గుర్తును ఉంచుతుంది. ఇదే రాఖీ యొక్క విశిష్టత

## ది గ్రావిటీ పాఠశాలలో రక్షాబంధన్ పండగ

**జగిత్యాల టౌన్,ఆగస్టు 8, (ప్రజాజ్యోతి)** ః జగిత్యాల పట్టణంలో ది గ్రావిటీ పాఠశాలలో రక్షాబంధన్ పండగ ను పురస్కరించుకొని ముందస్తుగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ అన్నా చెల్లెల అనురాగం ప్రతిరూపంగా రాఖీ పండుగను దాని గొప్పతనం గురించి వివరించి విద్యార్థులకు రాఖీ కట్టారు చాలా సంతోషంగా ఈ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, కరస్పాండెంట్ సంధ్యారాణి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ఈ పండుగను విజయవంతం చేశారు.



## దుమాల గురుకుల పాఠశాలలో వైద్య పరీక్షలు

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి)**
డాక్టర్ సారియా ఆధ్వర్యంలో దుమాల గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో మొత్తం 63 మంది విద్యార్థులను వైద్యులు పరీక్షించారు. వారిలో నలుగురికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కొంతమంది విద్యార్థుల నుండి రక్తపుటాన నమూనాలు సేకరించి, ఆర్డీటీ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల ఫలితాల ప్రకారం, కలుషిత ఆహారం మరియు నీటి కారణంగా కాకుండా, ఇది వైరల్ జ్వరం అని నిర్ధారించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ సీజనల్ వ్యాధుల నివారణ, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే, క్లోరినేషన్ చేసిన సురక్షిత నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సారియా తో పాటు సూపర్వైజర్ శ్రీమతి పద్మజ, ఎమ్ఎల్హెచ్పి శిల్పా, హెల్త్ అసిస్టెంట్ బాబు, మరియు ఏఎన్ఎం ఆశాలు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో అత్యున్నత స్థానం భారత రాష్ట్రపతి

**కేంద్రం నుండి వచ్చే రూ. 1500 కోట్లు నష్టపోయే ప్రమాదముంది.**

**స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగులో ఉంది**

**మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల టౌన్,ఆగస్టు 8,(ప్రజాజ్యోతి)**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి సామాజిక న్యాయం కల్పంలో భాగంగా ఓబీసీలకు ప్రస్తుతం అమలు చేస్తున్న 29 శాతం కు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు శాసన సభలో బిల్లు ఆమోదం తెలిపి గవర్నర్ కు నివేదిస్తే గవర్నర్ రాష్ట్రపతికి పంపి 4 నెలలు గడుస్తుంది. సెప్టెంబర్ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హై కోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ జాప్యం తో కేంద్రం నుండి వచ్చే రూ. 1500 కోట్లు నష్టపోయే ప్రమాదముంది .2018 లో గత ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టం అమలు చేసింది. స్థానిక సంస్థల్లో 50 శాతం మించకుంట చట్టం చేసింది. 50 శాతం సీలింగ్ తొగించేలా సీఎం రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేయాలని సంకల్పించింది. ఆర్డినెన్సు జారీ కోసం గవర్నర్కు నివేదించగా, గవర్నర్ ఆమోదించకుంట రాష్ట్రపతికి పంపించారు. స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగులో ఉంది. ప్రజాస్వామ్యబద్ధం ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం, ప్రతినిధి, సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రపతి నీ కలిసేందుకు అనుమతి కోరగా సమయం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యం లో ఇంత కన్నా అవమానం ఏదీ ఉండదు. భారత ప్రజాస్వామ్య విధానాన్ని ప్రపంచమే హర్షిస్తున్నది. సామాజిక న్యాయం కల్పనలో భాగంగా ముఖ్యమంత్రి రాష్ట్ర పతిని కలిసేందుకు ప్రయత్నం చేస్తే రాష్ట్రపతి సమయం ఇవ్వడం పోవడం దురదృష్టకరం. అప్రజా స్వామికం. రాష్ట్రపతిని కలిసేందుకు అనుమతి ఇవ్వకపోవడం నాలుగు కోట్ల ప్రజల అధినేత రేవంత్ రెడ్డి నీ కాదు తెలంగాణ సమాజాన్ని అవమానించినట్లు. తెలంగాణ రాష్ట్రం భారత దేశంలో భాగమా కాదా చెప్పాలి. రామచంద్ర రావు న్యాయకోవిదుడు రిజర్వేషన్ కోసం కొత్తగా కలిపిన కులం ఏదైనా ఉన్నదా..చెప్పాలి. భారత దేశంలో మత పరమైన రిజర్వేషన్ కల్పించే అవకాశం లేదు. బీ ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం లో స్పష్టంగా సామాజికంగా వెనకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని చెప్పారు. మైనారిటీ లలో సామాజిక వెనకబాటు కు గురి అవుతున్న వర్గాలకు రిజర్వేషన్ 4 శాతం అమలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సామాజికంగా వెనకబడిన ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ సుప్రీం కోర్టు అనుమతించింది. రిజర్వేషన్ 29 శాతం నుండి 42 శాతం పెంచితే 13 శాతం మాత్రమే పెరుగుతుంది గతంలో ఉన్న 29 శాతం రిజర్వేషన్ స్థానంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే. హిందూ సామాజిక వెనకబాటు గురైన వారికి (25o11.20)36.20 శాతం రిజర్వేషన్ అమలు అవుతుంది. ముస్లింలకు 1.80 శాతం రిజర్వేషన్ పెరుగుతుంది. ముస్లింలకు మొత్తం 5.80 రిజర్వేషన్ విద్యా, ఉద్యోగాల్లో మాత్రమే అమలు అవుతుంది. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అన్ని వర్గాలకు వర్తిస్తుంది. కులాల వారీగా వర్గీకరణ లేదు అని గమనించాలి. ముస్లింలకు ప్రత్యేకంగా రిజర్వేషన్ అమలు కాదు అనే విషయాన్ని గమనించాలి. బీజేపీ నాయకులు సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం మానుకోవాలి. ఇందిరా సహాని కేసు 50 శాతం మించకూడదు అని చెప్పినా 50 శాతం రిజర్వేషన్ సీలింగ్ తెలంగాణ రాష్ట్రంలో గతంలో నుండే 29 శాతం బీసీ,ఎస్సీ 15 శాతం, ఎస్టీ 10 శాతం మొత్తం 54 శాతం అమలు చేస్తున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 50 శాతం మించవచు అని స్పష్టంగా పేర్కొన్నారు. తమిళనాడు 69 శాతం అమలు చేస్తుంది. 9 వ షెడ్యూల్ లో చేర్చి రిజర్వేషన్లు అమలు చేయాలి. కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి ఎక్కడ పేరు వస్తాదొ అని రిజర్వేషన్ అమల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారు. రాష్ట్రపతికి, కేంద్ర మంత్రికి వినమ్రపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఇకనైనా 50 శాతం సీలింగ్ తొలగించే42 శాతం రిజర్వేషన్ బిల్లు యధావిధిగా ఆమోదించాలి. స్థానిక సంస్థల ఎన్నికల జాప్యం తో 1500 కోట్ల నిధులు కోల్పోతాం. రాష్ట్ర అత్యున్నత కోర్టు ఆదేశాలకు అనుగుణంగా సర్పంచుల ఎన్నికలు నిర్వహించాలి అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు.

# లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ



**తంగళ్ళపల్లి ,ఆగస్టు 8: (ప్రజా జ్యోతి)**
తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసినా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ళ నర్సింగం గౌడ్. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ప్రభుత్వం చేసినటువంటి పథకాలను, ప్రతి ఒక్క ఇంటికి చేరేలా ప్రతి ఒక్క కార్యకర్త చూడాలన్నారు, గత ప్రభుత్వం అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు కానీ మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే రేషన్ కార్డులను పంపిణీ చేసిందన్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా పేద ప్రజలకు అనేక పథకాలు రాకపోవడానికి కారణం అయిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గానే వచ్చిన కొద్ది రోజుల్లోనే రేషన్ కార్డులను అందజేసిన ఘనత ఈ ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రేస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు , మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ , యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగ్గిళ్ళ రాములు , మాజీ ఉప సర్పంచ్ గుండి పర్శరాములు, మండల మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎండి . హనీఫ్, గడ్డమిది శ్రీనివాస్ , ఆనందం ,దేవదాస్, కిషన్, అభిషేక్, సంజయ్, మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

## గీర్వాణి విద్యాలయంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**చొప్పదండి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):**



చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నేను నీకు రక్షా! నువ్వు నాకు రక్షా! మనమిద్దరం దేశానికి రక్షా! అనే లాగా అన్నా, చెల్లెలు అక్క, తమ్ముళ్లు , రాఖీలు రక్షణ కవచంగా కట్టుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ మన హిందూ సంప్రదాయాల్లో రక్షాబంధన్ చాలా గొప్ప పండగని, పండగ విశిష్టత గురించి వివరించారు. పాఠశాల కోఆర్డినేటర్ లు కోదూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్, వైస్ ప్రిన్సిపాల్, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహం ఇష్టం లేక యువతి ఆత్మహత్య

**చొప్పదండి, ఆగస్టు 8 ( ప్రజాజ్యోతి):**



చొప్పదండి పట్టణం జ్యోతి నగర్ కి చెందిన వనపర్తి సంధ్య (27) అనే యువతి శుక్రవారం ఉదయం తమ ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ నరేష్ రెడ్డి తెలిపారు. యువతి పెద్దలు కుదిర్చిన పెళ్లి ఇష్టం లేక ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు వివరించారు. మృతురాలి తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రకటనలో తెలిపారు.

## వన్ టౌన్ సిఐగా రాంచందర్ రావు బాధ్యతల స్వీకరణ

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 08, ప్రజాజ్యోతి :**



కరీంనగర్ వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రాంచందర్ రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పని చేసిన సిఐ బిళ్ళ కోటేశ్వర్ ఐ జి పి కార్యాలయానికి బదిలీ అయ్యారు , ఆయన స్థానంలో భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సిఐ గా పని చేస్తున్న రాంచందర్ రావు బదిలీపై కరీంనగర్ వన్ టౌన్ కు వచ్చారు,ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టి చర్యలు చేపడతామన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తానని గుట్కా,పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. బాధ్యతలు స్వీకరించిన సిఐకి టౌన్ ఎస్ఐలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణానికి ఒక్కొక్కరికి లక్ష రుణం అందజేస్తాం : ఏపీఎం లవ కుమార్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 9



కాలువ శ్రీరాంపూర్ మండలంలో మహిళా స్వశక్తి సంఘంలో ఉన్న మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే వాటి నిర్మాణం కొరకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున బ్యాంకుల్లో రుణం మంజూరు చేయనున్నట్లు ఏపీఎం లవ కుమార్ తెలిపారు శుక్రవారం రోజున తమ కార్యాలయంలో ప్రజా జ్యోతి విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 100 మందికి రుణాలు మంజూరుకు కృషి చేయనున్నట్లు తెలిపారు తీసుకున్న రుణాన్ని రెండో విడతలో వచ్చే ఇందిరమ్మ గృహ బిల్లులో మళ్లీ తీసు కోనున్నట్లు ఆయన వివరించారు ఈ సాధు అవకాశాన్ని మహిళా స్వశక్తి సంఘాల సభ్యులు వినియోగించుకొని ఇండ్లు నిర్మించుకోవాలని ఆయన వివరించారు

# కుటుంబ వ్యవస్థనే భారత్ బలం

### నాగమల్ల సురేష్, ఏబీజీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 08, (ప్రజాజ్యోతి)**

ప్రపంచంలో భారత్ బలీయ శక్తిగా ఎదుగటానికి ముఖ్య కారణం కుటుంబ వ్యవస్థ అని ఏబీజీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమల్ల సురేష్ తెలిపారు. స్థానిక మార్కెట్ రోడ్ లోని వెంకటేశ్వర మందిరంలో ఏబీజీపీ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేటి యువత కలిసి ఉంటే నిలబడుతాం, నిలబడితే గెలిచేస్తాం అనే దృక్పదంతో ముందుకు సాగాలని, పాశ్చాత్య దృక్పదాలకు దూరంగా ఉండాలని తెలిపారు.

**రక్షా బంధన్ - ఈ 5 అంశాలు చాలా ముఖ్య మైనవి**

మన నిత్యజీవితంలో వ్యక్తులు తమ తమ ప్రయోజనాలకే పరిమితమై, సామాజిక సంబంధాలు సడలిపోతున్న ఈ కాలంలో శ్రావణ పౌర్ణమి మన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యాన్ని గుర్తుచేసే పవిత్రమైన రోజు. విదేశీ దాడులు, ఆత్మవిస్మృతి కారణంగా శతాబ్దాల పాటు మనం అస్తిత్వ పోరాటం సాగించాము. ఈ క్రమంలో సామాజిక బంధాలు బలహీనపడ్డాయి. వాటిని పునరుద్ధరించడానికి, సామరస్యాన్ని పెంపొందించడానికి రక్షా బంధన్ ఒక చక్కటి పండుగ. రక్షా బంధన్ కేవలం సోదర-సోదరీమణుల మధ్య ప్రేమానుబంధాలను బలపరచడమే కాదు, కుటుంబ విలువలను, సమాజ రక్షణ భావనను, సనాతన సంస్కృతిని కాపాడుతూ ప్రపంచ శాంతి, మానవతా అభ్యుదయానికి ప్రేరణనిస్తుంది.

**ఈ పండుగ ద్వారా సమాజంలో ఐక్యత, పంచ పరివర్తన అవసరాన్ని గుర్తు చేస్తుంది.**

**1. కుటుంబ ప్రబోధం**

కుటుంబ వ్యవస్థ మన జాతీయ జీవితానికి మూలస్తంభం. పూర్వులు ఏర్పాటు చేసిన నియమాలు అమూల్యమైనవి. పెద్దల సేవాభావం, పూర్వీకుల గొప్పతనం గురించి పిల్లలకు తెలియజేయాలి. ఇంట్లో సత్ప్రవర్తన, భోజన సమయంలో కనీసం ఒక పూట అయినా కుటుంబ సభ్యులంతా కలసి భోజనం చేయాలి. మాతృభాషను ప్రేమించి, వినియోగాన్ని ప్రోత్సహించాలి. భారతీయ వేషధారణ ఆరోగ్యానికి, మానసిక సమతుల్యతకు మేలు చేస్తుంది. గృహాన్ని పవిత్రంగా, శాంతి కేంద్రంగా, సంస్కృతి కేంద్రంగా తీర్చిదిద్దాలి. పొదుపు అలవాటు, పేదలను ఆదుకునే మనస్తత్వం పెంపొందించాలి.

**2. పర్యావరణ సంరక్షణ**

అభివృద్ధి పేరిట ప్రకృతిని దెబ్బతీయడం మానవుని భవిష్యత్తుకు ముప్పు. కోరికలను తగ్గించుకోవడం ద్వారా ప్రకృతి దోపిడీ తగ్గుతుంది. భోగవాదం హింసకు దారి తీస్తే, త్యాగం శాంతిని ఇస్తుంది. వాతావరణ మార్పులు, అడవుల నాశనం, కాలుష్యం



వంటి సమస్యలు మనకే ముప్పు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి. పుట్టినరోజు వంటి సందర్భాల్లో మొక్కలు నాటి సంరక్షించాలి. ప్రకృతి మనకిచ్చిన వనరులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత.

**3. సమరసత**

సమాజంలో అసమానతలు, అస్పృశ్యత వంటి దురాచారాలను పూర్తిగా నిర్మూలించాలి.

"అస్పృశ్యత తప్పు కాకపోతే మరేదీ తప్పు కాదు" అని స్వీకరించాలి. ధర్మ గురువులు, పండితులు ప్రజలకు సమానత్వ భావనను బోధించాలి. అన్ని వర్గాల హిందువులను సంఘటితం చేయడం సంఘం లక్ష్యం. ప్రాచీన సత్యాలను కాలానుగుణంగా ప్రజలలో చేర్చే విధంగా ధర్మాచార్యులను ప్రోత్సహించాలి.

**4.స్వదేశీ..**

విదేశీ పాలకుల అణచివేతతో భారత్ వెనుకబడినా, స్వదేశీ మార్గం ద్వారా స్వావలంబన సాధ్యమే. స్వదేశీ ఉత్పత్తులను వినియోగించడం, స్థానిక ఉత్పత్తిదారులను ప్రోత్సహించడం అవసరం. ధర ఎక్కువైనా నాణ్యత, స్వాభిమానం కోసం స్వదేశీని ఎంపిక చేసుకోవాలి. భారతీయ టెక్నాలజీ, భాష, వేషధారణ, ఆహారం, నిర్మాణాలు, హస్తకళలను అభివృద్ధి చేయాలి.

**5. పౌర విధులు**

మన దేశం హక్కుల కంటే విధులకు ప్రాధాన్యం ఇచ్చింది. రోడ్డు నియమాలు పాటించడం, ప్రభుత్వ విధానాలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత. కుటుంబ నియమాల్లాగే, దేశ నియమాలను కూడా స్వయంగా క్రమశిక్షణతో పాటించాలి. బాధ్యతలు నిర్వర్తించినప్పుడే హక్కులు రక్షింపబడతాయి. ఈ కార్యక్రమంలో ఏబీజీపీ జిల్లా బాధ్యులు నలువలరాజేందర్ గండ్ర సత్యనారాయణ రావు, సురభి శ్రీధర్, రాపర్తి శ్రీనివాస్ తణుకు మహేష్,రామిరెడ్డి, మాణిక్యారావు లక్ష్మినారాయణ ఐలయ్య,పాత శ్రీనాథ్, దేవస్థానం అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణ శుక్రవారం వరలక్ష్మి పూజలు



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 08 ,ప్రజాజ్యోతి:**

శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా ఆదర్శనగర్ లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామునుంచే ఆలయాంలో పూజలు ప్రారంభించారు. అనంతరం ఉదయం 10 గంటలకు సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ మెతుకు కనకయ్య,జయలక్ష్మి దంపతులతో వరలక్ష్మివ్రత పూజ ప్రారంభించగా సుమారు 50 మంది మహిళలు వ్రతంలో పాల్గొని పూజలు నిర్వహించారు,ఆలయ పురోహితులు శర్మ అయ్యవారు ఆధ్వర్యంలో సహస్ర నామ సామూహిక కుంకుమ పూజలు,లలితా సహస్రనామ పారాయణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు,

**దుర్గామాత ఆలయంలో...**

నగునూరులోని దుర్గామాత ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా పెద్ద ఎత్తున్న భక్తులు పాల్గొని అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించారు. కరీంనగర్ లోని విజన్ హై స్కూల్ అధ్యాపకులు విద్యార్థులు సందర్శించి పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ లక్ష్మీదేవి కృపా కటాక్షాలు ప్రత్యేకంగా మనందరిపై ఉండాలని ఆ దేవి దయ వల్ల మనందరం ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఎల్లవేళలా ఉండాలని లక్ష్మీదేవిని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సందవేణి వెంకట్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి,ఇంచార్జ్ ప్రతిభ భారతి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో జోయాలుక్కాస్ 'బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షో'



**కరీంనగర్ బ్యూరో,ఆగస్ట్ 08, (ప్రజాజ్యోతి)**
జోయాలుక్కాస్ కరీంనగర్ లో శుక్రవారం ప్రతిష్టాత్మకమైన బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షో నిర్వహించింది.ఈ ప్రసిద్ధి చెందిన ఎగ్జిబిషన్ ఉత్తమమైన డిజైన్,స్టైల్ ను సంబరం చేస్తోంది. ప్రత్యేకమైన డైమండ్, ప్రెషన్ జ్యువలరీని అన్వేషించడానికి విలక్షణమైన అవకాశాన్ని అందిస్తోంది. సాహసోపేతమైన బ్రేడల్ రూపకల్పనల నుండి తప్పనిసరిగా ఉండవలసిన సమకాలీన ఆభరణాల వరకు, ప్రదర్శనలోని ప్రతి ఆభరణం ఏదైనా ప్రత్యేకంగా అందించడానికి రూపొందించబడింది. ఈ పరిమితమైన "ఎడిషన్ డిజైన్స్ ఎగ్జిబిషన్ సమయంలో మాత్రమే లభిస్తాయనీ తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్. జాయ్ అలుక్కాస్, జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్,మాట్లాడుతూ.మేము బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షోను కరీంనగర్ కు తీసుకురావడానికి ఎంతో సంతోషిస్తున్నామనీ జ్యువలరీలో సుసంపన్నమైన అభిరుచితో ఇది ఒక గమ్యస్థానమని ఆధునికత, స్టైల్ ను చూపించే కలక్షన్ ను మేము సృష్టిస్తామన్నారు .ఇది అందం, భావోద్వేగం, వ్యక్తిత్వం యొక్క ప్రదర్శన అని తెలిపారు.ప్రత్యేకమైన ఆఫర్ గా, కస్టమర్లు ఈ షో సమయంలో రూ. 1 లక్ష , అంతకంటే ఎక్కువగా ప్రతి డైమండ్ జ్యువలరీ కొనుగోలుతో ఉచితంగా 1 గ్రా గోల్డ్ కాయిన్ ను అందుకుంటారన్నారు. ఎగ్జిబిషన్ జోయాలుక్కాస్ కరీంనగర్ షోరూంలో జరుగుతుందని ఈ నెల 8 నుండి 24 వరకు పరిమిత సమయం కోసం ప్రణాళిక చేయబడిందన్నారు. ఈ కార్యక్రమంలో జోయాలుక్కాస్ సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ అధికారులపై వేటు

## డిప్యూటీ ఈ ఈ,సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభుత్వానికి సరెండర్

**గోదావరిఖని , ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)**
విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు అధికారులపై వేటు పడింది.రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.హనుమంత రావు నాయక్,సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ ను పెద్దపల్లి జిల్లా కలెక్టర్,స్పెషల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ప్రభుత్వానికి సరెండర్ చేస్తున్నట్లు రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ తెలిపారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన మొబైల్ అప్లికేషన్ లో సకాలంలో డేటా అప్ డేట్ చేయించడంలో పర్యవేక్షణ లోపం,టి యు ఎఫ్ ఐ డి సి తదితర పథకాలలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించడంలో అలసత్వం కారణంగా ఇద్దరి సేవలను




సరెండర్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన స్థానంలో మరొక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను నియమించవల్సిందిగా పబ్లిక్ హెల్త్ అండ్ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్ ఇన్ చీఫ్ ను కోరినట్లు తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టవల్సిన పారిశుద్ధ్య పనులను అమలు చేయడంలో నిర్లక్ష్యంతో పాటు తనకు కేటాయించిన డివిజన్ లలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందిన సానిటరీ ఇన్స్పెక్టర్ డి.కిరణ్ ను కూడా సరెండర్ చేస్తూ ఆయన స్థానంలో మరొక సానిటరీ ఇన్స్పెక్టర్ ను నియమించాలని సి అండ్ డి ఎం ఎ ను కోరినట్లు వెల్లడించారు.

# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలను పరిష్కరించండి

## సింగరేణి ఆర్జీవన్ జిఎంకు ఏఐటియుసి వినతి



**గోదావరిఖని , ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)**
సింగరేణి ఆర్జీవన్ ఏరియాలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) విజ్ఞప్తి చేశారు.శుక్రవారం గోదావరిఖని జిఎం కార్యాలయంలో యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి,మడ్డి ఎల్లా గౌడ్ యూనియన్ ఆర్జీవన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ తో కలిసి ఆర్జీవన్ జిఎం డి.లలిత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్జీ వన్ లో పని చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల ప్రధాన సమస్యలు పరిష్కారం కాకపోవడం తో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.సెక్యూరిటీ గార్డులకు ప్రతినెల 1నుంచి నుండి 7లోపు జీతాలు ఇవ్వాలని,ప్రతి సెక్యూరిటీ గార్డుకు నెలకు 26 మస్టర్లు ఇవ్వాలని,పోస్టింగ్ ల దగ్గర సరైన సదుపాయాలను ఏర్పాటు చేయాలని,యూనిఫాం బ్లూ కలర్ ను తొలగించి ఖాకి కలర్ ను ఇప్పించి ఎస్సిసిఎల్ కంపెనీ హుందాతనాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని, సంవత్సరానికి మూడు జతల యూనిఫాంలు,రెండు జతల బూట్లు,రేయిన్ కోట్లు,చలికాలం జర్కిన్లు ఇవ్వాలని,టార్చ్ లైట్లు,లాఠీలు,విజిల్ తదితర సామాగ్రిని అందించాలని, సిఎంపిఎఫ్ చిట్టీలు గత ఏడు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని,2019 నుంచి 2025 మార్చి వరకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.సి.ఎం.పి.ఎఫ్ స్లిప్ లు,యాజమాన్యం ప్రకటించిన ఈఎస్ఐ ఆసుపత్రి బుక్కులు,రూ.40 లక్షల ప్రమాద బీమా,మైన్స్ యాక్ట్ ప్రకారం లీవులు,పండుగ సెలవులు,జాతీయ సెలవులు,బోనస్,ప్రతి నెల జీతం చిట్టీ లు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.సంబంధిత సెక్యూరిటీ గార్డ్ ల కాంట్రాక్టర్ తో మాట్లాడి సెక్యూరిటీ గార్డులకు రావలసిన సదుపాయాలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐటియుసి ఆర్జీవన్ డిపార్ట్మెంట్ ల ఇంచార్జీ సయ్యద్ సోహెల్ పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**సుల్తానాబాద్ ఆగస్టు 8 (ప్రజాజ్యోతి)**




వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ ఆదేశాల మేరకు విద్యార్థులకు చేయుత సేవాకార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్ పంపిణీ కార్యక్రమం గురువారం సుల్తానాబాద్ ప్రభుత్వ పాఠశాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ కాసం సత్యనారాయణ ,వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లంకి హరీష్ కుమార్,ప్రధాన కార్యదర్శి రామిడి రవీందర్ ,కోశాధికారి అనుగం వంశీకృష్ణ, ఉపాధ్యక్షులు నార్ల శ్రీనివాస్,శివనాత్రి ప్రసాద్, క్లబ్ సభ్యులు,ఉపాధ్యాయులు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్న చెల్లెల బంధాన్ని పెంపొందించేందుకు రాఖి దోహదపడుతుంది

## పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ న సిర్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 9**



కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని పెగడపల్లి గ్రామంలో గల క్రీసెంట్ పాఠశాలలో శుక్రవారం రోజున ముందస్తు రక్షా బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కట్టి అన్నచెల్లెల బంధాన్ని చాటుకున్నారు రాఖి తయారు పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిహారిక నరేష్ మమత అంజుమ్ శ్రీ లాక్షిత సుప్రియ జ్యోత్స్న జెస్సి శ్రీజ సుమలత లత విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

## యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రవెల్లి ముత్యంరావు డిమాండ్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 9**



గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రవెల్లి ముత్యంరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో సిఐటియు మండల అధ్యక్షుడు అంబాల లక్ష్మణ్ అధ్యక్షతనతో శుక్రవారం రోజున సమావేశాన్ని నిర్వహించారు గ్రామపంచాయతీ సిబ్బందికి ఇందిరమ్మ పథకంలో ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు క్యూబా దేశానికి సంఘీభావంగా కరపత్రాలు పంపిణీ చేశారు నిధి సేకరించారు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ పెల్లి రవీందర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

**కొనరావుపేట: ఆగస్టు.8(ప్రజా జ్యోతి)** టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు తేమడలో రక్తం పడటం రాత్రిపూట చెమటలతో కూడిన జ్వరం బరువు తగ్గడం ఆకలి లేకపోవడం చిన్న పిల్లలలో ఎదుగుదల లోపం మొదలైన లక్షణాలు ఉన్నట్లయితే తెమడ శాంపిల్ సేకరించి పరీక్షించిన తరువాత టీబి అని నిర్ధారణ అయితే పూర్తిగా ఆరు నెలలు ఉచితంగా మందులు ఇవ్వబడతాయని తెలిపారు అలాగే వీరి పోషకాహార నిమిత్తం నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఆరు నెలల వరకు బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రషీద్ టీబి సూపర్వైజర్ జెత్యా ఏఎన్ఎం వరమ్మ ఆశావర్కర్ జ్యోతి సుజాత రమణ పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగంలో కరీంనగర్ జిల్లాకు

# 2 జాతీయస్థాయి అవార్డులు కైవసం

**-వ్యవసాయ శాఖలో కలెక్టర్ కు**

**-మత్స్య సంపద అభివృద్ధిలో మత్స్య శాఖకు అవార్డులు**



**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 08,(ప్రజాజ్యోతి)**

వ్యవసాయ, మత్స్యశాఖ అభివృద్ధికి గాను జిల్లాలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలకు జాతీయస్థాయిలో రెండు అవార్డులు వచ్చాయి."ఇండో అగ్రి", "సస్టైనబిలిటీ మ్యాటర్స్" సంస్థల ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన "సస్టైనబుల్ అగ్రికల్చర్ సమ్మిట్"లో ఈనెల 7న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా జిల్లా అధికారులు ఈ అవార్డులు అందుకున్నారు.రైతు సంక్షేమం కోసం సుస్థిర వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఈ అవార్డు దక్కింది. దేశవ్యాప్తంగా ఈ అవార్డుకు ఇద్దరు కలెక్టర్లు మాత్రమే ఎంపికయ్యారు. పంజాబ్ రాష్ట్రం ఫిరోజ్ పూర్ కలెక్టర్, కరీంనగర్ కలెక్టర్,మత్స్య సంపద అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి కరీంనగర్ జిల్లాలో అవలంబిస్తున్న వివిధ పద్ధతులకు గాను జిల్లా మత్స్య శాఖకు మరో అవార్డు అందింది.వ్యవసాయ శాఖకు వచ్చిన అవార్డును జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రా కోఆర్డినేటర్ నీలం వెంకటేశ్వర్ రావు, మత్స్య శాఖకు వచ్చిన అవార్డును జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ విజయభారతి న్యూఢిల్లీలో జిల్లా కలెక్టర్ తరఫున అందుకున్నారు. సుస్థిర వ్యవసాయ విస్తరణ కోసం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టి విజయ వంతమైన కార్యక్రమాల్లో కొన్ని ఎరువులకు ప్రత్యామ్నాయంగా జిల్లాలో 11652 హెక్టార్లలో పచ్చిరొట్ట సాగు. ఈ విధానం ద్వారా సుమారు 13 10 టన్నుల యూరియా ఆదా అయింది నేరుగా వరివిత్తే పద్ధతి ద్వారా జిల్లాలో సుమారు 27 వేల హెక్టార్లలో వరి సాగు. ఈ విధానం ద్వారా కూలీలకు కొరత అధికమించడంతోపాటు హెక్టారుకు పదివేల రూపాయలు రైతుకు ఆదా.నూతన వరి వంగడాల పరిచయం, భూమిలో సహజంగా భాస్వరం కలిగించే జీవన ఎరువుల వినియోగం. 12640 హెక్టార్లలో ఈ పద్ధతి ద్వారా సాగు.ఈ సాయం వాట్సాప్ గ్రూప్ ద్వారా రైతులకు సంపూర్ణ సమాచారం

**మత్స్య సంపద అభివృద్ధికి జిల్లాలో చేపడుతున్న కొన్ని చర్యలు..**

కరీంనగర్ జిల్లాలో చెరువులు కుంటలు జలాశయాల్లో మత్స్య సంపద అభివృద్ధి.

ఇతర జిల్లాల్లోని ప్రభుత్వ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలకు ఇక్కడి నుంచి సీడ్స్ ఎగుమతి

మత్స్యకారుల అభివృద్ధికి చర్యలు,ఎం జి ఎన్ ఆర్ ఈజీఎస్ లో భాగంగా చేపల కొలనుల ఏర్పాటు,స్వయం సహాయక సంఘాల సభ్యులకు చేప పిల్లల పెంపకంపై అవగాహన కల్పించడం.

# మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ

**హాజరైన మున్సిపల్ కమిషనర్ అయాజ్**



**జమ్మికుంట, ఆగస్టు08( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన మేదరి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మధిర రవీందర్ తల్లి కీర్తిశేషులు మదిరే రామమ్మ రెండవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్మికులకు చీరలు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు సేవలు మరువలేని వని కార్మికుల వల్లే పట్టణం కాలనీలు సుందరంగా ఉంటాయన్నారు బార్డర్లో జవాన్లు దేశం కోసం పోరాటం చేస్తుంటే మున్సిపల్ కార్మికులు పట్టణ ప్రజల ఆరోగ్యం బాగుండేందుకు వారు అనేక కష్టనష్టాలు ఓర్చుకొని పనిచేస్తుంటారని అలాంటి కార్మికులను గుర్తించుకొని చీరలు పంపిణీ చేస్తున్న మధిర రవీందర్ ను కమిషనర్ అభినందించారు కార్మికులను ప్రజలు గౌరవించినప్పుడే పట్టణం మరింత సుందరంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటి హుజురాబాద్ మండల అధ్యక్షునిగా పల్లె సతీష్

**జమ్మికుంట, ఆగస్టు08 (ప్రజాజ్యోతి):**

సమాచార హక్కు చట్టం హుజురాబాద్ మండల అధ్యక్షునిగా పెద్దపాపయ్య పల్లె కి చెందిన పల్లె సతీష్ నీ నియమిస్తూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ కమిటీ ప్రజల కులాలు ప్రవేశించేందుకు సమాచార హక్కు చట్టం ఆర్టిఐ ద్వారా ప్రభుత్వాన్ని ఇబ్బందాల ప్రకారం పౌరులకు లభించాల్సిన ప్రయోజనాలను పొందడంలో సహాయపడేందుకు కృషి చేస్తుంది. శివ శక్తి అసూ శక్తి రంగాలలో పనిచేస్తున్న ప్రజల గృహ కుటుంబ సమస్యలు పరిష్కరించేందుకు వారి



సంక్షేమానికి నిబద్ధతగా పనిచేస్తుంది. ఈ సందర్భంగా పల్లె సతీష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కమిటీ విధానాలను పటిష్టం చేయడంలో ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందించడంలో తన పూర్తి సేవను అంకితం గా ఉపయోగించుకుంటానని తెలిపారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ కి, రాష్ట్ర అధ్యక్షులు సురా స్రవంతికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దొంగల భీభత్సం తాళం వేసిన ఇంట్లో చోరీ

**సుమారు రూ.2 లక్షల విలువైన ఆభరణాల చోరీ**

**తంగళ్ళపల్లి ,ఆగస్టు 8: (ప్రజా జ్యోతి)**



తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు. గురువారం రాత్రి గ్రామానికి చెందిన నంగి బాలయ్య ఇంటికి తాళం వేసి ఉండగా గమనించిన దొంగలు ఇంట్లోకి చొరబడి సుమారు రూ.2 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు అపహరించు కెళ్ళారు. అనారోగ్యం కారణంగా బాలయ్య కుటుంబ సభ్యులు ఆసుపత్రికి వెళ్ళగా అంతలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం తంగళ్ళపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## అంతర్జాతీయ కోకో క్రీడాకారుడు సారంగపానికి ఘన నివాళి

**సుల్తానాబాద్ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)**



ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అనేక పర్యాయాలు జాతీయస్థాయిలో కోకో క్రీడలో పాల్గొని తెలంగాణకి ఎన్నో విజయాలు అందించిన ఉత్తమ అంతర్జాతీయ కోకో క్రీడాకారుడు సారంగపాణి నేడు హఠాన్మరణం చెందడం తెలంగాణ యావత్ కోకో క్రీడా లోకాన్ని దిగ్భ్రాంతిలో ముంచింది 1996లో కలకత్తాలో జరిగిన ఏసియా కోకో ఇన్విటేషన్ టోర్నమెంట్లో తెలంగాణ నుండి అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని సాధించిన ఉత్తమ క్రీడాకారుడు నేడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం దివంగత సారంగపాణి గారి ఆత్మకు శాంతి చేకూరాలని నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల సుల్తానాబాద్ లో నిర్వహిస్తున్న ఖేలో ఇండియా కోకో సెంటర్లో సారంగపాణి గారికి మౌనం పాటించి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అధ్యక్షులు రవీందర్ అమీరిశెట్టి తిరుపతి , వ్యాయామ ఉపాధ్యాయులు అంతటి శంకరయ్య బైరగొని రవీందర్ ఆలేటి సంపత్ తాండ్ర ప్రణయ్ కాల్వల వెంకటేష్ కే లో ఇండియా కోకో కోచ్ అంతర్జాతీయ కోకో క్రీడాకారుడుగెల్లు మధుకర్ యాదవ్ సీనియర్ క్రీడాకారులు ఇక్బాల్ అజ్జు రాజేష్ అంజన్ కుమార్ అమీరిశెట్టి రాకేష్ దొడ్ల దేవేందర్ మొదలగువారు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు : ఎంపీ ఓ హరిప్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 9**



పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీ ఓ మహమ్మద్ హరిప్ ప్రజలకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ లక్ష్మీపురం గ్రామాలను శుక్రవారం రోజున సందర్శించారు పరిసరాలు పరిశుభ్రతపై ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి మహేందర్ ప్రసాద్ ఏఎన్ఎం వాసవి అంగన్వాడి సిబ్బంది వసంత గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా ఆలయాల్లో వరలక్ష్మి వ్రత పూజలు

**జమ్మికుంట, ఆగస్టు08 ( ప్రజాజ్యోతి):**



జమ్మికుంట పట్టణంలోని దేవాలయాలలో అన్ని భక్తి పరవశంతో మహిళలతో నిండి పోయాయి. శ్రావణ మాసం రెండో శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామునుంచే ఆలయాంలో పూజలు ప్రారంభించారు. అనంతరం ఉదయం 10 గంటలకు సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. పెద్ద ఎత్తున్న భక్తులు పాల్గొని అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించారు. లక్ష్మీదేవి కృపా కటాక్షాలు అందరి పై ఉండాలని ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఎల్లవేళలా ఉండాలని లక్ష్మీదేవిని వేడుకున్నారు.. పట్టణంలో కొంతమంది మహిళలు తమ గృహాలలో ప్రత్యేకంగా వరలక్ష్మి వ్రత పూజలు ఆచరించారు..ఒకరికి వాయినాలు అందిపుచ్చుకుని పెద్దల చేత ఆశీర్వాదాలు తీసుకున్నారు.